**Eenadu**

# 5 నుంచి అందుబాటులో టెట్ హాల్‌టికెట్లు

## పరీక్ష కేంద్రాల ఎంపికకు ఈ నెల ౨౯ వరకు అవకాశం

**ఈనాడు, అమరావతి:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు దరఖాస్తు చేసిన అభ్యర్థులు హాల్‌టికెట్లను వచ్చే నెల ఐదో తేదీ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్ సుబ్బారెడ్డి తెలిపారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 81 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కో విడత(సెషన్)లో 27,495మంది పరీక్ష రాసే అవకాశం ఉందని, 29వరకు పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియ ముగియడంతో పరీక్ష కేంద్రాల ఎంపిక, హాల్‌టికెట్ల సమాచారాన్ని అభ్యర్థుల చరవాణీలకు సంక్షిప్త సందేశాల ద్వారా పంపామని చెప్పారు.